తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : దర్శం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
22 ఆగస్టు 2025
సంపుటి : 3
సంచిక : 3
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే

**న్యూఢిల్లీ,**
విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ -మిగతా 2 లో



## నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

- రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

**న్యూఢిల్లీ,**
భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించ నున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ -ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల -మిగతా 2 లో



## కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

- తెలంగాణ ఇచ్చిన సంగతి మర్చిపోయావా
- యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదా
- కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,**
తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ -మిగతా 2 లో




## వానాకాలంలో అకాల వర్షాలతోనే మేడిగడ్డ కుంగింది

- కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు
- విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్
- ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?
- చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు

**హైకోర్టులో హరీష్ రావు, కేసీఆర్, తరపున న్యాయవాది వాదనలు**

**హైదరాబాద్,**
మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరపున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని -మిగతా 2 లో



## ఢిల్లీ సీఎం రేఖాగుప్తాకు భద్రత పెంపు

- Z-కేటగిరీ సెక్యూరిటీ

**న్యూఢిల్లీ,**
ఢిల్లీ సీఎం రేఖాగుప్తా పై దాడి జరిగిన విషయం తెలిసిందే. బుధవారం ఉదయం అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయి'(ప్రజావాణి) కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి ఆమె దగ్గరికి వచ్చి.. కొన్ని పేపర్లు అందజేశాడు. హఠాత్తుగా ఆమె చేయి పట్టుకుని తనవైపు లాక్కునేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఢిల్లీ సీఎం భద్రతపై ఆందోళనలను -మిగతా 2 లో



## ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే

- రైతులకు బండి సంజయ్ సమాధానం చెప్పాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

**కరీంనగర్,**
తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. యూరియా సరఫరా కోసం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, కేంద్రం చుట్టూ తిరిగినా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇక్కడున్న కేంద్రమంత్రులు కూడా పట్టించుకోక పోవడం దుర్మార్గమని అన్నారు. రైతుల పట్ల వారికున్న నిబద్ధత ఇదేనా అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో -మిగతా 2 లో

## సింహం బయటకు వచ్చేది వేటాడేందుకే..!

- మధురై బహిరంగ సభలో నటుడు విజయ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్..!



- సింహం సింగిల్‌గానే వస్తుంది
- మా పోటీ డిఎంకెతోనే
- బీజేపీ తమిళనాడుకు చేసిందేమీ లేదు
- మధురై సభలో నటుడు విజయ్ సింహగర్జన

**మధురై**
తమిళ నటుడు విజయ్ పార్టీ తమిళగ వెట్రి కజగం మధురైలో భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సందర్భంగా విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన పార్టీ రహస్య ఒప్పందాలు చేసుకునే పార్టీ కాదని.. పొత్తుల కోసం అబద్ధాలు చెప్పడం, ప్రజలను మోసం చేసే పార్టీ కాదన్నారు. తమిళనాడు ప్రజలు, మహిళల, యువత తనతోనే ఉన్నారన్నారు. టీవీకే రాజకీయ లాభం కోసం కాకుండా.. ప్రజల సమస్యలను తీర్చేందుకు ఏర్పడిన పార్టీయేనన్నారు. తన ప్రసంగంలో తమిళనాడు మత్స్యకారులపై శ్రీలంక -మిగతా 2 లో

## తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

- కుట్రదారులే వేధింపులకు గురి చేస్తే ఎలా
- సింగరేణి కార్మికులకు కవిత బహిరంగ లేఖ



**హైదరాబాద్**
సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి -మిగతా 2 లో



## స్కాంగ్రెస్ మహా దోపిడీని ఎండగడుతాం

- మీరు చెయ్యబోతున్న ప్రజా ధనం దోపిడీని ఖచ్చితంగా అడ్డుకుంటాం.
- ఢిల్లీకి మూటలు పంపుతూ పదవిని కాపాడుకోవడానికే మీరు పడుతున్న తాపత్రం
- సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ :**
గోదావరి జలాలతో మూసీ నదిని 365 రోజులు పారిస్తామని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా గోదావరి నీళ్లను హైదరాబాద్‌కి దగ్గర్లోని కొండపోచమ్మ సాగర్‌కి తెచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని కేటీఆర్ గుర్తు చేశారు. కొండపోచమ్మ సాగర్ నుండి గండిపేట చెరువుకి గోదావరి నీళ్లను తేవడానికి 2022 లోనే రూ. 1,100 కోట్లతో ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని తెలిపారు. -మిగతా 2 లో



## ఫ్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

- ఇంట్లో పంచాయితీని బయట చూపిస్తున్నారు
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ఫైర్

**బెల్లంపల్లి,**
: మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ఫ్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్‌కు ఇంట్లో పంచాయితీ తట్టుకోలేక డైవర్ట్ చేయడం కోసం పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

(మొదటి తరువాయి)

సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ– ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతిక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి

అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు– ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు– తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# వానకాలంలో అకాల వర్షం తోనే మేడిగడ్డ  కుంగింది

(మొదటి తరువాయి)

కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

# తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

(మొదటి తరువాయి)

చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీ–వీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారని కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత ఈ మేరకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ–వీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్‌ను కేటీ–ఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు– అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. టీ–బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు– మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీ–బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను పోరాడుతుంటే కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న తనను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే గౌరవ కేసీఆర్ గారిని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తాను లేఖ రూపంలో తెలియజేశాను. తన తండ్రిగారైన కేసీఆర్ కి తాను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. తాను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్ గారికి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి తనపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని తాను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను తాను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా తనపై కక్షగట్టారు. ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎళ్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటానని మాట ఇస్తున్నానని కవిత తన లేఖలో పేర్కొన్నారు.

# ప్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

(మొదటి తరువాయి)

కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్–బీజేపీ రాజకీయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. కేటీఆర్ ముందు కవిత చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని చురకలంటించారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తేలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ కృత్రిమ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. యూరియా ఇచ్చేది రాష్ట్రమా? కేంద్రమా? కేటీఆర్ చెప్పాలన్నారు. యూరియా ఎవరిస్తారో వారికే మద్దతు అంటే అర్థం ఏంటి? అని కేటీఆర్‌ను వారు ప్రశ్నించారు.

# స్కాంగ్రెస్ మహా దోపిడీని ఎండగడుతాం

(మొదటి తరువాయి)

మూసీ నదికి చేరే 2000 ఎంఎల్‌డీ మురికి నీటిని శుద్ధి చెయ్యడం కోసం మొత్తం 36 ఎస్టీపీల నిర్మాణం చేపట్టి పూర్తి చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మూసీలో ఐదు కిలోమీటర్ల మేర నాగోల్ ప్రాంతంలో సుందరీకరణ చేసింది, మూసీ నది ఒడ్డున ఉప్పల్ భాగాయత్‌లో శిల్పారామం ఏర్పాటు చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మొత్తం రంగమంతా కేసీఆర్ ప్రభుత్వం సిద్ధం చేసి, రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే స్కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టిమేట్స్‌ని రూ. 1,50,000 కోట్లకు పెంచి తెరలేపిన మహా దోపిడీని ముమ్మాటికీ ఎండగడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. మీరు చెయ్యబోతున్న ప్రజా ధనం దోపిడీని ఖచ్చితంగా అడ్డుకుంటాం. ఢిల్లీకి మూటలు పంపుతూ పదవిని కాపాడుకోవడానికే మీరు పడుతున్న తాపత్రయం, దానికి నగర అభివృద్ధి అనే అందమైన ముసుగు అన్నీ ప్రజలు గమనిస్తున్నారు. ఒక వైపు నోరు తెరిస్తే కాళేశ్వరం కూలిపోయింది అని పచ్చి అబద్దాలు చెబుతూ మరోవైపు అదే కాళేశ్వరంలో అంతర్భాగం అయిన కొండపోచమ్మ సాగర్ నుండి గోదావరి నీటిని తీసుకుంటాం అని చెప్పడం కూడా విజ్ఞులైన తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు.

# కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

(మొదటి తరువాయి)

రాష్ట్ర ఏర్పాటు– కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు–ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ– కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను..  ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం.. ఉత్తంకుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయి మీది కాదు.. నల్గొండకు ఏం చేశామో ప్రజలకు తెలుసు.. త్వరలోనే నీ బాగోతం బయటపడుతుంది అంటూ ఫైర్ అయ్యారు.

# నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

(మొదటి తరువాయి)

పొడవైన ఆంటా – సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ– ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు– బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు.  మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

# ఢిల్లీ సీఎం రేఖాగుప్తాకు భద్రత పెంపు

(మొదటి తరువాయి)

రేకెత్తించింది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. ఢిల్లీ సీఎం భద్రతను పెంచింది. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ తో Z-కేటగిరీ  భద్రతను కల్పించింది. దీంతో ఇవాళ ఉదయం సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సీఎం నివాసానికి చేరుకుంది. సీఎంకు 24 గంటలూ రక్షణ కల్పించేందుకు ముఖ్యమంత్రి నివాసంతోపాటూ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున మోహరించారు. సీఆర్‌పీఎఫ్‌తోపాటూ ఢిల్లీ పోలీసులు, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ సీఎంకు నిరంతరం రక్షణ కల్పించనున్నారు. బుధవారం ఉదయం అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయి'(ప్రజావాణి) కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి ఆమె దగ్గరికి వచ్చి.. కొన్ని పేపర్లు అందజేశాడు. హఠాత్తుగా ఆమె చేయి పట్టుకుని తనవైపు లాక్కునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పెనుగులాట జరిగింది. ఈ క్రమంలో సీఎం తలకు స్వల్ప గాయమైంది. అక్కడ ఉన్నవారు అతడిని బంధించారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని హత్యాయత్నం కేసు నమోదుచేశారు. నిందితుడు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్‌భాయ్ సకారియా(42)గా గుర్తించారు. అతడు జంతు ప్రేమికుడిగా తెలుస్తున్నది.

# ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే

(మొదటి తరువాయి)

ఆయన మాట్లాడారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. రైతులకు జవాబు చెప్పాల్సిన బాధ్యత బండి సంజయ్‌పై ఉందన్నారు. ఎరువుల విషయంలో రైతుల్లో  భయాందోళనలు సృష్టించి భారత రాష్ట్ర సమతి నేతలు రాక్షసానందం పొందుతున్నారు. రైతులకు అవసరమైన ఎరువుల్లో 60 శాతం మాత్రమే కేంద్రం నుంచి వచ్చింది. అందువల్లే కొంత ఇబ్బంది కలుగుతోంది. రాష్ట్రం నుంచి ఏదైనా సమస్య వస్తే బాధ్యత వహించడానికి మేం సిద్ధంగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## సింహం బయటకు వచ్చేది వేటాడేందుకే..!

(మొదటి తరువాయి)

నావికాదళం చేసిన దాడులను సైతం ప్రస్తావించారు. ఇప్పటి వరకు 800 మంది మత్స్యకారులపై దాడి జరిగిందని విజయ్ పేర్కొన్నారు. కచ్చతీవు ద్వీపాన్ని తిరిగి తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల డిమాండ్ మాత్రమే కాదని.. తమిళనాడు గౌరవానికి సంబంధించిందన్నారు. మీరు కచ్చతీవు దీవులను తీసుకురాగలరా? అని ప్రధానిని ప్రశ్నించారు. బీజేపీ తన సైద్ధాంతిక శత్రువని.. డీఎంకే రాజకీయ ప్రత్యర్థి అని విజయ్ స్పష్టం చేశారు. టీవీకే తక్షణ రాజకీయ లాభం కోసం స్థాపించలేదని.. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం పోరాడుతుందన్నారు. టీవీకే చీఫ్ తన ప్రసంగంలో సామాజిక సమస్యలను ప్రస్తావించారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతే తమ పార్టీ తొలి ప్రాధాన్యమని.. రైతులు, యువత, లింగమార్పిడి సమాజం, నిస్సహాయ వృద్ధులు, శారీరకంగా బలహీనంగా ఉన్నవారికి ప్రత్యేక మద్దతు ఇచ్చే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తమ పార్టీ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కట్టుబడి ఉందని విజయ్ అన్నారు. విజయ్ తన ప్రసంగాన్ని 'సింహం ఎప్పుడూ వినోదం కోసం బయటకు రాదు.. వేటాడేందుకు బయటకు వస్తుంది' అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. టీవీకే కేవలం రాజకీయాల కోసం కాదని.. ప్రజల కోసం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందని విజయ్ సందేశమిచ్చారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ప్రమాదాలకు నిలయంగా కల్వర్టు రోడ్డు

-కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో అధ్వానంగా కల్వర్టు రోడ్డు
-పట్టించుకోని అధికారులు
-స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ తీసుకోవాలి



**జఫర్ గడ్ ప్రతినిధి, ఆగష్టు 21,(తరంగాలు):** జఫర్గడ్ నుండి స్టేషన్ ఘన్పూర్ ప్రధాన రహదారిపై ఇటీవల కాలంలో ఉప్పుగల్లు నుండి పాలకుర్తి రిజర్వాయర్ కి వెళ్లే కెనాల్ కాల్వ కాంట్రాక్టర్, ప్రధాన రోడ్డుపై కల్వర్టును నిర్మించడం జరిగింది, కల్వర్టు నిర్మించి, మొరం పోసి బీటీ రోడ్డు పోయాలి, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కల్వర్టును మట్టి పోసి వదిలేయడంతో, రోడ్డు మొత్తం బురద మయంగా ఏర్పడి ప్రయాణికులకు ప్రమాదాలు ఏర్పడే పరిస్థితి ఉన్నది. రోడ్డును సక్రమంగా నిర్మించేందుకు, అధికారులు కాంట్రాక్టర్లకు చెప్పకుండా నిర్లక్ష్యం వహించడంతో, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రోడ్డు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా ఉన్నది. తాత్కాలిక మట్టితో రోడ్డు నిర్మాణం చేపట్టడం వల్ల ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్డు మొత్తం బురదమయంగా మోకాళ్ళ లోతు గొయ్యిలతో ప్రయాణికులకు చాలా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. అలాగే ప్రమాదాలు ఏర్పడే పరిస్థితి ఉంది. దీనిని వెంటనే స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణం డాంబర్ రోడ్డు తో నిర్మించేలా చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఈ రోడ్డు వెంబడి నిత్యం రద్దీగా ఉంటుంది. వారం రోజుల్లో కల్వర్టు రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే ప్రజలను ప్రయాణికులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# రైతులు అవసరానికే యూరియా కొనుగోలు చేయాలి





-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**కేసముద్రం/డోర్నకల్ /మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్ట్.21, తరంగాలు:** గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం మండలంలో ఫర్టిలైజర్ దుకాణాలను, పాలిటెక్నిక్, జిల్లా పరిషత్ ఉన్నత పతశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ నిలవలను రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు. యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్, యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని యూరియా గురించి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, రైతులు ప్రస్తుత అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని, జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. క్యువ రద్దీ కాకుండా.. ఉదయాన్నే షాప్ లను తెరవాలని.రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫర అవుతోందని.. రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు. ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని చేసిన, అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలనిఅన్నారు.అనంతరం కేసముద్రం మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలను తనిఖీ చేసి కిచెన్ షెడ్, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన పరిశుభ్రమమైన వేడి వేడి ఆహార పదార్థాలను వడ్డించాలని, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అన్నారు. విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు టీచర్లు సులభమైన, అర్థవంతమైన పద్దతిలో పాటాలు నేర్పాలని అన్నారు.డోర్నకల్ మండలం లోని శ్రీ బాలాజీ ఫెర్టిలైజర్ దుకాణాన్ని రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తనిఖీ చేసి షాపులోని నిల్వలను, రైతులు కొన్న రశీదులను పరిశీలించారు.ఈ తనిఖీ లో సంబందిత వ్యవసాయ అధికారులు, తహసిల్దార్ లు కళాశాల ప్రిన్సిపాల్,ప్రధానోపాధ్యాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్ట్. 21, తరంగాలు:** గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.అనిల్ కుమార్,సంబంధిత అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పక్కా ప్రణాళిక రూట్ మ్యాప్ ద్వారా, గణేష్ మండపాల ఏర్పాటు విగ్రహాల ఎత్తు, తదితర అంశాలు, పరిశీలించాలని, శాంతి కమిటీలు , ఉత్సవ నిర్వహణ కమిటీ లతో ముందస్తు సమావేశాలు నిర్వహించి శాంతియుత వాతావరణంలో నవరాత్రులు జరుపుకునేలా కృషి చేయుటకు వారికి సూచించాలన్నారు, మండపాల ఏర్పాటులో విద్యుత్ సరఫరా, అగ్ని ప్రమాదాలు జరగకుండా, చర్యలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ద్వారా సంబంధిత నిమజ్జనం జరిగే చెరువుల వద్ద గజఈతగాళ్లను (స్విమర్స్ ) సిద్ధం చేయాలని, ప్రస్తుత వర్షాకాల నేపథ్యంలో చెరువులు అధిక స్థాయి నీటితో ఉన్నాయని చిన్న పిల్లలు ఈతరానివారు అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని, నిమజ్జనం వద్ద ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ప్రభుత్వ సూచించిన ప్రకారం అన్నిజాగ్రత్తలు తీసుకోవాలన్నారు, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, మెడికల్ అండ్ హెల్త్, విద్యుత్, మత్స్యశాఖ, అగ్నిమాపక, రవాణా, ఫుడ్ సేఫ్టీ, ఎక్సైజ్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, రెవెన్యూ తదితర అన్ని విభాగాల వారీగా వారికి కేటాయించిన విధంగా పకడ్బందీ గా విధులు నిర్వహించి గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు, ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, సంబంధిత విభాగాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, కలెక్టరేట్ సూపర్డెంట్ రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని నిర్మాణానికి నోటీసులు..





**పాలేరు ఆర్సీ, 22ఆగస్టు (తరంగాలు) :** పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతున్నసదరు యజమానికి. పంచాయతీ కార్యదర్శి నోటీసులు అందజేశారు. గురువారం అక్రమంగా నిర్మిస్తున్న సదరు యజమానికి నోటీసు అందజేశామని పంచాయతీ కార్యదర్శి దామోదర్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎంతటివారైనా అధికారం, హెూదా అడ్డుపెట్టుకుని అక్రమమార్గంలో వెళతామంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజల పక్షాన పనిచేస్తుందన్నారు.

## మండలంలో ఉల్లాస్ ప్రోగ్రాముని విజయవంతం చేయండి ఎంపీడీవో రవి



**నల్లబెల్లి, ఆగస్టు 21, తరంగాలు:** నవభారత సాక్షరత కార్యక్రమం లో భాగంగా ఉల్లాస్ వయోజన విద్యా కార్యక్రమాన్ని నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో మండలంలోని 29 గ్రామ పంచాయతీల ఉపాధ్యాయులకు, స్వయం సహాయక సంఘాల వివోఏ (విలేజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లకు) ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి అనురాధ అధ్యక్షతన, ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో పి రవికుమార్ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. 15 సంవత్సరాలు పైబడిన పాఠశాల విద్యకు దూరంగా ఉన్న నిరక్షరాష్యులను,అక్షరాస్యులుగా చేయడం కోసం మండలంలోని వివోఏలు, ఉపాధ్యాయులు వాలంటరీ టీచర్లకి శిక్షణ ఇచ్చి ఉల్లాస్ ప్రోగ్రాం విజయవంతం చేసి మండలంలో గల నిరక్షరాష్యులను అక్షరాస్యులుగా చేయవలసిందిగా సమావేశ ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య ఏపీఎం సుధాకర్, నల్లబెల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత, ఉల్లాస్ ఆర్పీలు ఉడుత రాజేందర్, సిహెచ్ స్వరాజ్యం ,సి సి ఏ లు ఎం ఆర్ సి సిబ్బంది రాజేశ్వరి, విజయ్ కుమార్ ఆనందం మరియు సిఆర్పీలు రవి ,రాంబాబు , వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశిష్ట సంస్కృతికి ప్రతీక బోనాలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి.





**కల్వకుర్తి.ఆగస్టు 21. తరంగాలు ప్రతినిధి.** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో పోచమ్మ బోనాల ఉత్సవాల్లో గ్రామంలోని మహిళలు బోనాలు ఎత్తుకొని పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెల్లా వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రాంతంలో వర్షాలు విరివిగా కురవాలని, పాడి పంటలతో ప్రతి ఒక్కరు కలకలలాడాలని,గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని, గ్రామ ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని మన సంస్కృతికి విశిష్ట ప్రతీక బోనాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి తో పాటుమాజీ ఉపసర్పంచ్ లు నర్సింలు అజీజ్ మాజీ వార్డ్ సభ్యులు విజయ్ కుమార్, శ్రీరాములు,నాయకులుగ్రామస్తులు,శ్రీనివాస్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,హరిప్రసాద్ గౌడ్, సుదర్శన్,సంపత్, శ్రీనివాసులు,లక్ష్మణ్, శ్రీకాంత్, వేణు,రవి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి కోసం15000 ఆర్థిక సహాయం అందజేసిన ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి




**కల్వకుర్తి ఆగస్టు 21తరంగాలు ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల పరిధి తర్నికల్ గ్రామంలో ఎస్సీ మాదిగ పోచమ్మ గుడి కోసం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి ని కల్వడం జరిగింది,గుడి కోసం ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం 15000వేల రూపాయలు అందజేసినట్టుగా తర్నికల్ బి. ఆర్.ఎస్.సీనియర్ నాయకులు తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ కోఫ్షన్ ఎండి రుక్మద్దిన్,వర్కాల దేవయ్య ,మాజీ ఎంపిటిసి గోరటి శ్రీనివాసులు, సీనియర్ మండలం నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, పేరా కృష్ణ, పూడూరు లక్ష్మణ్ గ్రామస్తులు వర్కలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న గూడూరు మండల వాసికి ఇస్రో చైర్మెన్ చే డాక్టరేట్ పురస్కారం



**మహబూబాబాద్, ప్రతినిధి,ఆగస్టు.21,తరంగాలు:** వరంగల్ లో ని గీసుగొండ ప్రభుత్వ మోడల్ కళాశాలలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న చిన్న గూడూరు మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన దుండి అశోక్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం 84 వ స్నాతకోత్సవ సభ కు ముక్య అథిధులుగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర గవర్నరు , చాన్సలర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ మరియు ( ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ )ఇస్రో చైర్మెన్ డాక్టర్ నారాయణ్ గార్లు ఆంగ్ల విభాగంలో, దళిత మహిళా సాహిత్యం లో డాక్టరేట్ ను ప్రదానం చేశారు. నరేటివ్స్ అఫ్ రెసిస్టెన్స్ : ఎ స్టడీ అఫ్ ఐడియాలజీ అండ్ సోషల్ క్రిటిసిజం ఇన్ ధ సెలెక్ట్ షార్ట్ స్టోరీస్ అఫ్ గోగు శ్యామల అండ్ జూపాక సుభద్ర” అనే పరిశోధన గ్రంధానికి డాక్టరేట్ వరించింది అశోక్ ఈ పరిశోధన ప్రొఫెసర్ బి . అశోక్ పర్యవేక్షణ లో పూర్తి చేశారు . ఇంతకు మునుపే 2013 లో దేశం లోని ప్రతిష్టాత్మకమైన ఇఫ్లూ విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ ట్రాన్సలేషన్ స్టడీస్ లో అశోక్ రాసిన సిద్ధాంత గ్రంధానికి మాస్టర్ అఫ్ ఫిలాసఫీ ని అవార్డు చేసింది. దానితో పాటు ఆన్ టచబిలిటీ ఇన్ మైథలాజికల్ పర్స్పెక్టివ్స్ , హెటెరోగ్లాసియ ఇన్ ట్రాన్సలేషన్ మరియు ఇతర పరిశోధన పత్రాలను అంతజాతీయ స్థాయిలో ప్రచురించారు, తన కాలేజ్ జ్ఞాపకాల స్మృతుల ఆధారంగా “నా కళాశాల “, మరియూ మై కాలేజ్ కోర్టుయ్యార్డ్ అను ఇతర స్వీయ రచనలు చేశారు అంతే కాకుండా మారుతున్న కాలంలో కాలేజీ విద్యార్థుల కౌమార దశ మనస్తత్వాలకు అనుకూలంగా విద్యా బోధన చేస్తూ ఫ్రెండ్లీ లెక్చరేర్ గ పేరు తెచ్చుకున్నారు. భారత దేశం లో ని ప్రతిష్టాత్మక సంస్థ ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా అత్యున్నత డిగ్రీ డాక్టరేట్ పురస్కారం అందుకోవటం చాల సంతోషంగా ఉందని డాక్టర్ అశోక్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర గోవర్నర్ మరియు ఇస్రో ఛైర్మెన్ గార్లు ఒస్మానియా విశ్వ విద్యాలయ గొప్పతనాన్ని కొనియాడారు.

## సొసైటీలో ఎరువుల బస్తాలు అమ్మకాలలో అవకతవకలు




**సంగెం ఆగస్టు 21 (తరంగాలు)** మండలంలోని కాపులకనపర్తి రైతు సేవ సహకార సంఘంలో పెద్ద మొత్తంలో ఎరువుల బస్తాలు అమ్మకాలలో అవకతవకలు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. అందుకు కారకులు ఎవరనేది ప్రశ్నార్థకంగా మారింది. అందరూ శాకాహారులే గాని రొయ్యల ముండ్లు ఎక్కడ అనే సామెత లాగా ఉంది. సొసైటీలో పనిచేసే సిబ్బంది ఎవరికి వారు మేము నీతిమంతులం నిజాయితీ తో పని చేస్తాం అని చెప్పుకున్న సందర్భంలో జరిగిన స్కామ్ కి ఎవరు కారకులు? ఒకటి కాదు రెండు కాదు 432 మంచు బస్తాల లెక్క తప్పినట్లు తెలుస్తుంది. అందులో పొటాషియం ఎన్ని, యూరియా ఎన్ని, 20 20 ఎన్ని బస్తాల సంఖ్య తేలితేనే ఆ స్కామ్ లో జరిగిన విలువ తెలుస్తుంది. సుమారుగా 5, 6 లక్షలు గా చెప్పుకుంటున్నారు కానీ లోతుగా పరిశీలించి పరిశోధన చేస్తే అంతకుమించి స్కామ్ జరిగిందనేటువంటిది రైతులు ఆరోపిస్తున్నారు. కష్ట కాలంలో రైతులకు యూరియా బస్తాలు అందించకుండా సిబ్బంది చేతివాటం ప్రదర్శించారని అపోహలు తలెత్తుతున్నాయి. మంగళవారం నుండి సొసైటీలో పనిచేసిన సిబ్బంది ఒకరు జాడ లేకుండా పోయారు. అందువల్ల ఒక్కొక్కటిగా సొసైటీ లో జరిగిన అక్రమాలు బయటికి వస్తున్నాయి. ఇది ఏ కోణంలో చూసినా సొసైటీలో పనిచేసే సిబ్బంది చైర్మన్, డైరెక్టర్లు, సీఈఓ బాధ్యత వహించే సంఘటనగా రైతులు చెప్తున్నారు. ఇది ఒక్కటే కాదు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని సొసైటీలో సభ్యత్వం కలిగిన రైతులు ఆరోపిస్తున్నారు. గురువారం బస్తాలు మాయం అయిన సంఘటన గురించి, డబ్బులు తక్కువ వచ్చాయని విషయం మీద పోలీస్ స్టేషన్లో చైర్మన్, వైస్ చైర్మన్, సీఈవో కలిసి ఫిర్యాదు చేసిన సంఘటన కొసమెరుపు.

## సాంబలక్ష్మి కుటుంబానికి బియ్యం వితరణ



**గణపురం ఆగస్టు 21 తరంగాలు:** గణపురం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎలుక పెళ్లి సాంబలక్ష్మి కుటుంబానికి గురువారం వారి మేనకోడలు బోట్ల స్వప్న సతీష్ లకు అంబేద్కర్ యువజన సంఘం చొరవతో మైనార్టీ మండల నాయకులు ఎండి సైదులు పాషా ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ మైనార్టీ నాయకులు ఎండి మౌలా ఎండి బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కతాను ముక్కలే..

**-ఆస్తి, ప్రాణనష్టం నివారించాం..**
**అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నాం.**
**గోదావరి వరద బాధితులకోసం పునరావాస కేంద్రాలు సిద్ధంచేశాం.**
**- ఎంత విపత్తు వచ్చినా ఎదుర్కొంటాం.**
**- అత్యాధునిక సాంకేతికత వాడి ముందస్తు చర్యలు చేపడుతున్నాం.**
**- గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక కొనసాగుతుంది.**
**- యూరియా సమస్య కేంద్రప్రభుత్వం పరిష్కరించాలి.**
**- త్వరలోనే సొసైటీ గోడౌన్ నిర్మిస్తాం..**



**పాలేరు ఆర్సీ , 21ఆగస్టు (తరంగాలు) :** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూకూడా ఒక్కతాను ముక్కలే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన వారంరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం రుతుపవనాలు, అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకారణంగా ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు, నిండుకుండలుగా మారాయన్నారు. సాధ్యమైనంతమేరకు ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను వర్షాల కారణంగా ఎక్కడా నష్టం జరగకుండా చూడాలని అన్నిజిల్లాల కలెక్టర్లతో ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు, సలహాలు చేశామన్నారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు అత్యాధునిక సాంకేతికత ఉపయోగించుకుంటూ కిందిస్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ నష్టాన్ని నివారించామన్నారు. ప్రస్తుతం గోదావరి వరద రెండవ ప్రమాద హెచ్చరికవద్ద కొనసాగుతుందన్నారు. మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం రాకపోవచ్చని అంచనా వేస్తున్నాం. ప్రస్తుతం 50 అడుగులపైచిలుకు కొనసాగుతుంది. ఇప్పుడు 11లక్షల 50వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుంది. రాత్రి వరకు 9లక్షల క్యూసెక్కులకు తగ్గుతుందని అధికారులు తెలియజేస్తున్నారు. మన పైరాష్ట్రాలలో భారీ వర్షాలు కురుస్తున్నందున వరద అధికంగా వస్తుంది. అధికారులందరినీ అప్రమత్తం చేశామని తెలిపారు. గంటగంటకు అధికారులు సమాచారం ఇస్తున్నారు. ఇప్పటికే ప్రతిజిల్లాకు విపత్తు నిర్వహణ కోసం రూ.కోటి రూపాయలు అందించాం. ఇంకా అవసరం అయితే ఎన్నికోట్లైనా అందజేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఎంతటి విపత్తునైనా ఎదుర్కొంటామని మంత్రి వివరించారు.

**యూరియా సమస్య కేంద్రం పరిధిలో ఉంది..**

యూరియా సమస్య ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడారు. సమస్య ప్రస్తుతానికి అంత తీవ్రంగా లేదు. త్వరలోనే ఆ సమస్యకూడా అధిగమిస్తాం. కేంద్రంలో ఉన్న బీజేపీ, గతంలో తెలంగాణలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఒకరికొకరు అడుగులకు మడుగులు ఒత్తుకుని పాలన సాగించి రాష్ట్రాన్ని ఈ స్థితికి తెచ్చారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకేతాను ముక్కలు అని మంత్రి ఎద్దేవా చేశారు.

**కూసుమంచిలో త్వరలో గోడౌన్ల నిర్మాణం..**

ఈ సందర్భంగా మంత్రికి పాత్రికేయులు కూసుమంచి మండలకేంద్రంలో గోడౌన్ల సమస్య తీవ్రంగా ఉందని తెలపగా, మంత్రి ఇప్పటికీ కూసుమంచిలో గోడౌన్లు లేవా..? అని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. పాత గోడౌన్ ఉందని, ఉపయోగంలో లేదని తెలపగా సంబంధిత అధికారులనుంచి వివరాలు సేకరించి కూసుమంచిలో గోడౌన్ల నిర్మాణం చేపట్టేందుకు శంకుస్థాపన చేస్తామన్నారు.

# గ్రామాలలో పడకేసిన శానిటేషన్ పనులను వేగవంతం చేయాలి

**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,ఆగస్టు. 21, తరంగాలు:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గ్రామాలలో శానిటేషన్ పనులు మొత్తం పడక వేసిన పరిస్థితి నెలకొని ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. కేసముద్రం కేంద్రంలో ఎంపీడీవోకు ప్రతినిధి బృందంగా వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మునిసిపాలిటీ పరిధిలో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి వాసనతో కంపు కొడుతున్నటువంటి తరణం నెలకొని ఉందని ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ విష జ్వరాలతో ముఖ్యముగా మలేరియా, డెంగ్యూ వివిధ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నరని అన్నారు. ఈ పరిస్థితుల్లోసిపిఐ (ఎంఎల్) మాస్ లైన్



గ్రామస్థాయి నుండి సర్వేలు నిర్వహించి ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ద్వంద వైఖరిని విడనాడి ప్రజలకు మెరుగైన పరిపాలనను అందించాలని డిమాండ్ చేశారు. మాది సంక్షేమం ప్రభుత్వం అంటున్న రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలలో ఏమాత్రం నిజాయితీ లేదనిఅన్నారు. మల్టీపర్పస్ వర్కర్లకు కనీసం జీతాలు కూడా చెల్లించే పరిస్థితి లేదని స్థానిక సంస్థలు ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీకి నిధులు లేక కనీసం బ్లీచింగ్ పౌడర్లు దోమల నివారణ ఫాగింగ్లు చేయించే పరిస్థితి లేదన్నారు. మురికి కాలువలో పేరుకుపోయిన మురికిని తొలగించే పరిస్థితి లేదని, వివిధ పంచాయతీలో ట్రాక్టర్లు రిపేర్లు ఉన్నాయని పేరుతో చెత్తాచెదారం పేర్కపోయినటువంటి పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందుకనే మండల అధికారులు స్పెషల్ ఆఫీసర్లు తక్షణమే దృష్టిని కేంద్రీకరించి గ్రామాలలో పేర్కొన్న చెత్తచెదారాన్ని తొలగించి శానిటేషన్ పనులను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేసారు. ఇంకా ఈ కార్యక్రమం లో సిపిఐ (ఎంల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ నాయకులు ఆవుల కట్టయ్య, పి వైఎల్ జిల్లా కార్యదర్శి కండల రంగయ్య, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల జానకిరాములు,వెంకన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దూసుకుపోతున్న మైనర్లు.. డ్రైవింగ్ లైసెన్స్ పై నియంత్రణ ఏది..?

**నల్లబెల్లి, ఆగస్టు 21, తరంగాలు:** నల్లబెల్లి మండలంలోని ప్రధాన రహదారి నిత్యం వందలాది వాహనాలతో ఎప్పుడు రద్దీగా ఉంటుంది. 15, 16 ఏళ్లు కూడా నిండని బాలురు రోడ్ల పై యథేచ్ఛగా ద్విచక్ర వాహనాలతో రయ్ మని వెళ్తున్నారు. 50 సీసీ 70 సీసీ గల హై స్పీడ్ ద్విచక్ర వాహనాలతో పాటు ఒకే వాహనంపై ముగ్గురు నలుగురు మైనర్లు సవారీ చేస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అతి ప్రేమ , గారాబంతో పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇస్తున్నారు. వాటిని నియంత్రించే శక్తి, పిల్లలకు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా తల్లిదండ్రుల ఆలోచనల్లో మార్పు రావడం లేదు. చిన్న చిన్న అవసరాలకు తల్లిదండ్రులే పిల్లలను ద్విచక్ర వాహనాలను ఇచ్చి పంపిస్తున్నారు అనే వారు కూడా ఉన్నారు. రోడ్డు నిబంధనలు ,వారి వయస్సును పరిగణలోకి తీసుకోకుండా నేరాల్లో వారు కూడా భాగస్వాములు



అవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.మండల పరిధిలో చాలా సందర్భాల్లో యువకులు మితిమీరిన వేగంతో జెసిబిలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలను నడపడంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కోకొల్లలు, మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని ఒకవేళ ఇస్తే ఏదైనా ప్రమాదం జరిగితే దానికి తండ్రిని బాధ్యులుగా చేస్తూ చట్టపరంగా చర్యలను తీసుకుంటున్నారు. అయినప్పటికీ నిర్లక్ష్యంతో తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలను ఇవ్వడం వారిని నియంత్రించ కపోవడంతో కొన్ని సందర్భాలలో




తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చిన ఉదంతాలు ఉన్నాయి. తల్లిదండ్రులు పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వకపోవడమే మంచిదని ఇస్తే చట్ట పరంగా సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. నల్లబెల్లి పోలీసులు మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ వెంకన్న నాయక్

**జఫర్గడ్ ప్రతినిధి,ఆగస్టు 21, (తరంగాలు):** మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం స్టేషన్ ఘన్ పూర్ ఆర్డిఓ డి ఎస్ వెంకన్న ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు, కళ్యాణ లక్ష్మి, ఎన్ ఎఫ్ బి ఎస్, మీసేవ సర్టిఫికెట్లపై సమీక్ష నిర్వహించారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేయాలని ఆర్డీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ బి.రాజేష్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





ఎడిటర్ : రత్నం నాగరాజు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# మల్యాలలోనే హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి.

**-మహబూబాబాద్ ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్**

**-ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి చొరవతో మల్యాల లోనే యూనివర్సిటీ ఏర్పాటు.**



**మహబూబాబాద్,ప్రతినిధి, ఆగస్టు. 21, తరంగాలు:**
మల్యాల గ్రామంలోనే హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, కొంత మంది ఇక్కడి నుండి తరలించేందుకు యత్నం చేస్తున్నారని,ఇలా చేస్తే ఉద్యమిస్తాం అని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు. గురువారం సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని కలిసి విషయాన్ని తెలియజేశారు. కొంతమంది వేరే నియోజకవర్గం తరలిస్తున్నారని తెలిసిందని, ఇలాంటివి జరిగితే ప్రజలతో కలిసి ఉద్యమిస్తాం అని తెలిపారు. యూనివర్సిటీకి కావాల్సిన సరిపడా స్థలం ఉందని తెలిపారు.మల్యాల గ్రామం పరిశోధన లకు కేరాఫ్ గా ఉందని ,దేశంలోనే గ్రామం కు గుర్తింపు ఉందన్నారు. దీనికి స్పందించిన ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి గారు ఉన్నతాధికారులతో మాట్లాడి మల్యాలలో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కావలసిన స్థలాన్ని పరిశీలించి మల్యాల గ్రామాల్లో ఏర్పాటు చేయాలని అక్కడ నుండి వేరే ప్రదేశానికి మార్చకూడదని ఆదేశించారు..దానికి కావలసిన స్థలానికి సంభందించిన విషయాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ తో. చర్చించి మల్యాల అఖిలపక్ష నాయకులకు హామీని ఇచ్చారు..దీంతో మల్యాల గ్రామా నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.హార్టికల్చర్ యూనివర్సిటీ విషయం లో మల్యాల గ్రామస్తులకు సహకరించిన ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ కి అభినందనలు తెలియజేశారు.

# కల్వకుర్తిలో గ్రంథాలయాన్ని పట్టించుకుని స్థానిక ప్రజాప్రతి నిధులు

**కల్వకుర్తి.ఆగస్టు 21 తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తి లో గ్రంథాలయంతో రాజకీయం చేయడానికి అన్ని పార్టీలనాయకులుముందుంటారు కానీ దాన్ని నిర్మించడానికి మాత్రం వెనుకడుగు వేస్తారు. కల్వకుర్తి గ్రంథాలయం కల్వకుర్తి ప్రజా ప్రతినిధులను చూసి కన్నీరు పెడుతుంది ఒక్కరైనా కనకరిస్తారా? ఎంతోమందిని ప్రయోజకులను చేసిన గ్రంథాలయందీనస్థితిలో ఉంది.ప్రస్తుతం పట్టించుకునే వారు లేక శిధిలావస్థకు చేరుకుంది.గత ప్రభుత్వం గొప్పలు చెప్పి గ్రంథాలయ అభివృద్ధి చేస్తామని తప్పించుకుంది. లైబ్రరీ పదం వింటేనే ప్రపంచంలోనే మేధావులు గుర్తొస్తారు. సామాన్యులు సైతం పోటీ పరీక్షల అభ్యర్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడంలో, మానవ సమాజంలో సమూల మార్పులకు పూల బాటలు వేస్తాయి.అంతటి ప్రాముఖ్యత గల గ్రంథాలయం ఎండకు ఎండి,వానలో తడిసి కూలే స్థితికి చేరుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. విలువైన



పుస్తకాలు తడిసి ముద్దవుతున్నాయి.కోట్లు వెచ్చించినా తిరిగిరాని జ్ఞాన సంపద కళ్ళముందే పాడవుతోంది.ఇందుకు ప్రత్యేక నిదర్శనంగాకల్వకుర్తి గ్రంథాలయ దుస్థితే అద్దం పడుతోంది.పదిమందికి విజ్ఞానాన్ని అందించేందుకు గతంలో మండలానికో గ్రంథాలయాన్ని నిర్మించారు. తర్వాత వాటి బాగోగులు పట్టించుకోకపోవడంతో అవి నేడు ప్రాణాలు తీసేలా తయారయ్యాయి.మండల కేంద్రమైన కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం ఎప్పుడు కూలుతుందోనన్న స్థితిలో ఉంది. పెచ్చులు ఊడిపోయి నెర్రలు వారిన గోడలు స్లాబ్ పెచ్చులు వుడి సీకులు కనిపిస్తున్నాయి. కిటికీలు కూడా సరిగ్గా లేని దుస్థితిలో గ్రంథాలయం కనిపిస్తుంది.పేద మధ్య తరగతి విద్యార్థులు. నిరుద్యోగులు స్టడీ హాళ్ళకి సరిపడా డబ్బులు లేక గ్రంథాలయాన్ని ఆసరాగా చేసుకుని చదువుకునేవారు ఎందరో ఉన్నారు.అయితే నిత్యం గ్రంథాలయానికి వచ్చే పాఠకులు భయాందోళనకు గురవుతున్నారు. కొంతమంది రావడంమానేశారు. అధికారులు పలుమార్లు శిథిల భవనాన్ని చూసి వెళు తున్నారే తప్ప కనీసం భవనానికి మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించడం లేదు. ఇక పాలకులైతేమనకెందుకులే అన్నట్లుగా ఉన్నారు. విద్యావేత్త అని చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిగ్రంథాలయాన్ని పట్టించుకోకపోవడం దురదృష్టకరమని విమర్శించారుఇప్పటికైనా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి కొత్త నిర్మాణం చేపట్టాలని ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయ రూపురేఖలను మార్చాలని నిరుపేద విద్యార్థులు. నిరుద్యోగులు. పాఠకులు .కోరుకుంటున్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ చేసిన మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్..

**చెన్నారావుపేట ఆగస్టు 21 (తరంగాలు)**
నూతన రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులను ఈ రోజు మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకుఅందించారు. .అక్కల్ చెడ గ్రామంలో నూతనంగా 60 రేషన్ కార్డులు మంజూరు చేసారని ఈ రోజు పంపిణి సందర్భంగా మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. .ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి రుణపడి ఉంటామని ప్రభుత్వానికి ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగామండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందని మాయ మాటలు చెప్పి మోసం చేసిందని ఆయన అన్నారు..కొత్త రేషన్





కార్డులు జారీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఎంతో మంది అర్హులైన కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం లో రేషన్ కార్డులు రావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.. 5 నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని 55 కార్డులకు కుటుంబ సభ్యులను కొత్తగా యాడ్ చేసి మంజూరి ఇచ్చారని ఆయన అన్నారు.. అన్నారు....ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చేరాలు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లావుడ్యా వెంకన్న బాధవత్ పెద్ద వీరు ముత్యం భద్రయ్య తేజవత్ శివ షేక్ కయాజ్ ఒంటరి రాజు అశోక్ సురేష్ ఒంటరి రాజు (సొనాటా) ఇస్లావత్ కిషన్ మల్లు రాంచంద్రు రమేష్ సతీష్ బాలు నాయక్ మధు రెడ్డి అనిల్ యాకయ్య వీరన్న రమేష్ కీమా నాయక్ రవి లచ్చిరాం ఇస్లావత్ రాజేందర్ మొగిలి గ్రామ పంచాయతీ సిబ్బంది కరెడ్ల రాజు కొమ్మాలు ఎల్లగౌడ్ బానుప్రసాద్ లబ్దిదారులు సునీత భవాని స్రవంతి మమత సుజాత స్వప్న సుహాసిని మాలోత్ క్రాంతి మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# ఇండస్ట్రియల్ ఏరియాలో మహిళా అవగాహన సదస్సు

**-ఆడది అంటే అబల కాదు ఒక శక్తి**

**-మహిళా పోలీస్ స్టేషన్ సిఐ అర్జునయ్య**

**భువనగిరి,ఆగస్టు 21 (తరంగాలు)**
భువనగిరి పట్టణం లోని ఇండస్ట్రియల్ ఏరియాలోటీ షర్ట్ కంపెనీ లో మహిళ పోలీస్ స్టేషన్,ఎస్సై అండాలు ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా,పాల్గొన్న మహిళా పిఎస్ సీఐ అర్జునయ్య మాట్లాడుతూ కర్మాగారాలలో పనిచేసే మహిళలకు ఎటువంటి ఆపద వచ్చిన లేదా అత్యాచారాలకు గురి




అయినవెంటనే మహిళా పోలీస్ స్టేషన్ లో కానీ పట్టణ పోలీస్ స్టేషన్లో కానీ ఫిర్యాదు చేయాలని,అన్నారు. అదేవిధంగా సమాజంలో నానాటికి మహిళలపై దాడులు అత్యాచారాలు పెరిగిపోతు న్నాయని, వాటన్నిటిని నిరోధించ డానికి ప్రభుత్వం ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుందని తెలిపారు. ముందుగా,మహిళలు తమకు తాము రక్షించుకునే విధంగానేటి సమాజంలో తయార వ్వాలని అన్నారు. ఆడది అంటే అబల కాదని ఒక శక్తి అని అన్నారు. ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ముఖ్యంగా మహిళలకు అన్ని రకాలుగా అన్ని విధాలుగా అండగా ఉంటుందని ప్రత్యేకంగా శీ టీమ్స్ కూడ ఏర్పాటు చేయడం జరిగిందని ధైర్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. అవగాహనా కార్యక్రమం లో ఏ,ఎస్,ఐ రాములు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ చారి రమేష్,మహిళా పోలీస్ కానిస్టేబుల్ సునీత సి డి ఈ డబ్ల్యు,కౌన్సిలర్స్ సరిత స్వర్ణలత,ప్రసన్న లక్ష్మి స్నేహలతలుపాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి చిరునామా నేషనల్ హైవే 365

**నిర్లక్ష్యం వహించిన అధికారుల కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలి.**

**గుండా ఉపేందర్ రెడ్డి బీజేపి నాయకులు .**





**పాలేరు ఆర్సీ, 21ఆగస్టు(తరంగాలు).**
పాలేరు నియోజకవర్గం లో కూసుమంచి అనునిత్యం ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు, ఐన జాతీయ రహదారి అధికారులు మొద్దు నిద్ర విడటం లేదు.గత వారం రోజులుగా జరుగుతున్న మరమత్తులు నేటికీ పూర్తి కాకపోవడం వారి భాధ్యత రాహిత్యం తెలియచేస్తుంది. నిర్మాణ పనులు జరిగేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం, భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఉండటం వలన గత రాత్రి కూసుమంచి ఫ్లై ఓవర్ వద్ద ప్రమాదం జరిగి ఒక వాహనదారుడి మరణానికి కారణం అయ్యారు.
జాతీయ రహదారి మరమ్మత్తులు చేపట్టేటప్పుడు కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా, కేవలం ఒక చిన్న రెడ్ కోన్ లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ప్రమాదం జరిగిన తరువాత నిద్ర మేల్కొన్న అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం గమనార్హం.జాతీయ రహదారి మరమ్మత్తులు చేపట్టే ముందు కనీసం రోడ్డు మళ్లింపు చర్యలు తీసుకోకుండా, కేవలం ఒక వాహనం ప్రయాణించే దారి మత్రమే ఉంచి ప్రమాదాలకు కారణం అయ్యారు.కూసుమంచి ఫ్లై ఓవర్ తరువాత నిర్ణీత దూరం పాటించకుండా భద్రతా ప్రమాణాలు కు అనుగుణంగా కాకుండా ఎంట్రీ పాయింట్ ఇవ్వడం గమనార్హం.అత్యంత ప్రమాదకరంగా తల్లంపాడు ఫ్లై ఓవర్ బ్రిడ్జి...నిర్మాణం చేపట్టిన కొద్ది కాలంకే జాతీయ రహదారి అధ్వానంగా మారటం ప్రయాణికులను, వాహనదారుల ను ఆందోళనకు గురి చేస్తుంది.
జాతీయ రహదారి. పూర్తి స్థాయిలో నిర్మాణం చేయకుండా టోల్ చార్జీలు మాత్రం వసూలు చేస్తున్నారు.జాతీయ రహదారి నిర్మాణం వెంబడి డివైడర్ల నిర్మాణం అసంపూర్తిగా వదిలి వేసి వాహనదారుల నుండీ డబ్బులు దండుకుంటున్నారు. ఫ్లై ఓవర్ ల కింద, పైన నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా తగిన చర్యలు తీసుకోవడం లేదు.ఇప్పటికీ ఐన సంబధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నిర్లక్ష్యం వహించిన సదరు కాంట్రాక్టర్ మరియు జాతీయ రహదారి మేనేజర్ పైన విచారణ చేపట్టి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము..

# దోమల నియంత్రణకు నడుం కట్టండి.

**ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీ రమేష్.**



**మహేశ్వరం,ఆగస్టు 21 (తరంగాలు)**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం లో జంతు శాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ.. దోమలు అత్యంత ప్రమాదమని కుట్టకుండా జాగ్రత్త పడాలనే నినాదంతో ఇంటింటికి వెళ్లి తమ గ్రామ ప్రజలకు దోమల వల్ల కలిగే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా గురించి గ్రామంలో దోమల లార్వాలు ఎదగకుండా ,టైర్లల్లో ,కొబ్బరిచిప్పలలో పగిలినకుండలలో నిల్వ ఉన్న నీటిని తొలగించి దోమల పెరుగుదల నివారణ చర్యలు చేపట్టి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జంతు శాస్త్ర విభాగాధిపతి ఎన్. శ్రీదేవి ఆధ్వర్యంలో దోమల వలన వ్యాప్తి చెందే వివిధ రకాల వ్యాధులు ,దోమలను నిర్మూలించె మార్గాలను గూర్చి విద్యార్థులు వారి అభిప్రాయాలను పోస్టర్ల ద్వారా వ్యక్తపరిచారు. అనంతరం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో అధ్యాపకులు, విద్యార్థులు విధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాసుద్దీన్ ఫారూఖి , డాక్టర్ ఉపేంద్ర, నరేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి రెడ్డి డాక్టర్ ఫర్ హత్ నాస్రీన్, డాక్టర్ గోపాల్, చిన్నోజి, యం సునీత, రవళిక,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ ను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు..



**ఆర్మూర్,ఆగస్టు 21 (తరంగాలు)**
బార్ అసోసియేషన్ ఆర్మూర్ ఆధ్వర్యంలో గురువారం సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం సబ్ కలెక్టర్ ను బార్ అసోసియేషన్ తరపున పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా తో సన్మానించడం జరిగింది.సబ్ కలెక్టర్ నుకలిసిన వారిలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆర్మూర్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు గటడి ఆనంద్,గ్రంథాలయ కార్యదర్శి శ్రావణ్ కుందారం ఉన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలి

**ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



**రాంగోపాల్ పేట్,21 ఆగస్టు తరంగాలు:** ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి రాంగోపాల్ పేట డివిజన్ లోని చుట్టాలబస్తీ లో పర్యటించారు. ముందుగా ఇటీవల నాలా వెంట ఉన్న గోడ కూలిన ప్రదేశాన్ని పరిశీలించారు. వెంటనే గోడ నిర్మాణం పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నాలాలో సిల్ట్ తొలగింపుకు కూడా చర్యలు చేపట్టాలని చెప్పారు. బస్తీలోని పలు ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు వరిగిపోయి, శిథిలావస్థకు చేరాయని, విద్యుత్ తీగలు, కేబుల్ వైర్స్ ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన వెంటనే ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను తొలగించి నూతనంగా సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ తీగలను కూడా సరిచేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. స్థానిక వ్యాయామశాల వద్ద రోడ్డు సక్రమంగా లేకపోవడం వలన నీరు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు విన్నవించగా, వెంటనే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎమ్మెల్యే వెంట డీసీ డాకు నాయక్, ఈ ఈ సుబ్రమణ్యం, వాటర్ వర్క్స్ డిజీఎం ఆశిష్, ఎస్ ఎన్ డి పి డిఇ సందీప్, ఎంట మాలజిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కె. కిషోర్, సతీష్ తదితరులు ఉన్నారు.

# గణేష్ మండపాల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలి

**వినాయకుని మండపాల నిర్వాహకులు తప్పనిసరి ఆన్లైన్ చేయించాలి ఎస్సై కృష్ణయ్య**

**మట్టి విగ్రహాలు, చిన్న విగ్రహాలు తెచ్చి పర్యావరణాన్ని పరిరక్షించండి**




**మాడుగుల పల్లి, 21 ఆగస్టు తరంగాలు:** మాడుగుల పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో పెడుతున్నటువంటి వినాయకుల విగ్రహాల మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు ఆన్లైన్ చేయించుకోవాలని. తగిన జాగ్రత్తలు పాటించాలని మాడుగులపల్లి ఎస్సై ఎస్ కృష్ణయ్య సూచించారు. ఈ సందర్భంగా, వినాయక చవితి ఉత్సవాలు భక్తిని చాటాలి. కానీ విషాదాలు కావద్దు అని అన్నారు. వినాయక చవితి ఉత్సవాల ఊరేగింపు శోభయాత్రలు తగిన జాగ్రత్తలతో నిర్వహించు కోవాలన్నారు. వినాయక విగ్రహాలు వీలైనంత చిన్నవిగా ఉండాలని పరిమితికి మించిన వినాయకుల తెచ్చేటప్పుడు నిమజ్జనం చేసేటప్పుడు విద్యుత్ తీగలు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. మండపాల డెకరేషన్, సౌండ్ బాక్స్ ల ఏర్పాటులలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వినాయ మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా ఆన్లైన్ అనుమతి తీసుకోవాలన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే సౌండ్ బాక్స్ను ఉపయోగించాలని మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే 100 కాల్ చేయాలని వారు అన్నారు. వినాయకుల నిమజ్జనం సమయంలో మద్యపానం, మత్తు పదార్థాలు సేవించవద్దన్నారు చెరువులు, కుంటలల్లో లోతు ప్రదేశానికి వెళ్లవద్దని మండపాల నిర్వహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్సై కృష్ణయ్య పేర్కొన్నారు.

# బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

**ఎంపీడీవో మహమ్మద్ సలీం**



**జగిత్యాల, 21 ఆగస్టు తరంగాలు:** ఇబ్రహీంపట్నం మండలం యమాపూర్ పకీరు కొండాపూర్ గ్రామాల మధ్యనున్న తాత్కాలిక రహదారి గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ధ్వంసమైంది. దీంతో రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రజల అభ్యర్థన మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహమ్మద్ సలీం, రోడ్లు మరియు భవనాల శాఖ ఏఈ ఫైజాన్‌తో కలిసి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, "వర్షాలు మళ్లీ వస్తే గ్రామస్తులు ముప్పులో పడకూడదు. వెంటనే బ్రిడ్జి పనులు పూర్తి చేయండి" అని ఆదేశాలు జారీ చేశారు. పనులు ఆలస్యం చేయొద్దని కాంట్రాక్టర్‌కి కూడా సూచనలు ఇచ్చారు. అదేవిధంగా, వరద సమయంలో కొంతమంది అజాగ్రత్తగా దాటే ప్రయత్నం చేస్తున్నారని గుర్తుచేసి, "రెవెన్యూ – పంచాయతీరాజ్ సిబ్బంది రేయింబవళ్లు కాపలా కాయాల్సిన పరిస్థితి రాకుండా ముందుగానే శాశ్వత పరిష్కారం తీసుకోవాలి" అని ఏఈ ఫైజాన్‌కి స్పష్టం చేశారు. ఈ సందర్భనలో పంచాయతీ కార్యదర్శులు నవీన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలి...





**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**

**39 కోట్లతో సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు.**

**-అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.**

**-భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారం.**

**పాలేరు ఆర్సీ,21 ఆగస్టు తరంగాలు:** పాలేరు నియోజకవర్గంలో ని తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. సుబ్లేడు గ్రామంలోలి 4 కోట్ల 50 లక్షలతో పాలేరు నుండి మరిపెడ రోడ్డు స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి ఇస్లావత్ తండ వరకు 2 కోట్ల 18 లక్షలతో నిర్మించ నున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి మాకుల తండా వరకు 5 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు గ్రామంలో పిండిప్రోలు నుండి కేశవాపురం వరకు 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు మన్నెగూడెం వరకు 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు ప్రజా ప్రభుత్వంలో 39 కోట్లతో పలు రోడ్లు మంజూరు చేశామని అన్నారు. నేడు 12 కోట్ల రూపాయలతో కల్వర్ట్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డుకు 16 కోట్లు, సైడ్ డ్రైయిన్లు కోటి 30 లక్షల, జడ్పిహెచ్ఎస్ హస్టల్ భవన నిర్మాణానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయలు, దమ్మాయిగూడెం నుంచి కాకరవాయి రోడ్డు 2.5 కోట్ల వంటి పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామని అన్నారు.రాష్ట్రంలోనే ప్రతి మారుమూల గ్రామంలో అభివృద్ధి పనులు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన మంచి కార్యక్రమాలను బేషజాలకు పోకుండా కొనసాగిస్తున్నామని, అదనంగా మహిళలకు భారం తగ్గించేలా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్. వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతన్నలకు గతంలో 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే, ప్రజా ప్రభుత్వం 12 వేలకు పెంచి వానాకాలం పంటకు 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని అన్నారు. ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల మంది కుటుంబ సభ్యులను చేర్చడం జరిగిందని అన్నారు. అర్హులైన పేదలందరికీ దశల భారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. వసతి గృహాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నేడు సుబ్లేడు గ్రామం లో మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలు కూడా కొంత తగ్గు ముఖం పట్టినందున అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చూసి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఈ ఈ పి విన్సెంట్ ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిసిసిబి అధ్యక్షులు నరేష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈ ప్రభాకర్ ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, ఎం ఈ ఓ శ్రీనివాసరావు ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం.బి.ఎన్ జ్యోతి విజయ కుమారి ఈ ప్రభాకర్ రెడ్డి తులసి పి డి ఎస్ సుజాత సి ఆర్ పి పప్పుల స్పందన ఉపాధ్యాయులు సిబ్బంది రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి , మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్ లు ఉప్పనూతల నాగేశ్వరరావు, జడల నగేష్ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, నాయక్ మిరియాల విక్రం రెడ్డి, పోట్ల కిరణ్, లంజపల్లి శ్రీనివాస్, మెట్టు అనిల్ దూదిమెట్ల వెంకట్, జాల కిరణ్, తాటికొండ కిరణ్ ,సిరి, గద్దె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్, షేక్ సైపుద్దీన్, చామకూరి శ్రీనివాస్ ,దొడ్డ గురవయ్య, రావూరి యాకూబ్ రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# చదువుకుందాం రండి ఉల్లాస్ ప్రోగ్రాం

**మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ**











**చెన్నారావుపేట ఆగస్టు 21 (తరంగాలు)** చెన్నారావుపేట మండలం లోని అన్ని గ్రామపంచాయతీ లలోని సీనియర్ ఉపాధ్యాయులు మరియు వి. ఓ.ఏ.లకు చెన్నారావుపేట హైస్కూల్ యందు నవ భారత్ సాక్షరతా కార్యక్రమం ఉల్లాస్ పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం ను మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు ప్రాథమిక అక్షరాస్యత,కీలకమైన జీవన నైపుణ్యాలు,ప్రాథమిక విద్య,వృత్తి నైపుణ్యం లు, నిరంతర విద్య పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యం పాఠశాల విద్యా అవకాశం పొందని 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులు ను అక్షరాస్యులుగా చేయడం.అలాగే ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదువు మానేసిన విద్యార్థుల ను ఓపెన్ స్కూల్ లో పదవ తరగతి మరియు ఇంటర్ విద్యను అందించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం ను ఉద్దేశించి ఎం.ఈ. ఓ. బైరి సరళ మాట్లాడుతూ ఉపాధ్యాయులు,వి. ఓ.ఏ.లు తప్పకుండా ఈ శిక్షణ కార్యక్రమం లో నేర్చుకున్న అంశాలను గ్రామ స్థాయి లో పకడ్బందీగా అమలు చేసి ఉల్లాస్ కార్యక్రమం ను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం ను జిల్లా డి ఆర్.డి.ఏ.ప్రాజెక్టు మేనేజర్ ఎం.అనిల్ సందర్శించి ఉల్లాస్ , టాస్,వయోజన విద్య,నిరంతర విద్య పై పలు విషయాలను పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమం ను జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉంద్రతి సుజాన్ తేజ ఆకస్మికంగా సందర్శించారు.ఏ.ఎం.ఓ.మాట్లాడుతూ ఈ నవ భారత్ సాక్షారతా కార్యక్రమం ను ,సీసీఈ డేటా,ఆ డైస్ ప్లస్ డేటా, ఎఫ్.ఆర్. ఎస్., టాస్, ఉల్లాస్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ లు . టీ.వి.సత్యనారాయణ, కొమురయ్య మరియు స్థానిక ప్రధానోపాధ్యాయులు మనుపాటి పాపమ్మా, రవీందర్ రెడ్డి ,ఏ.పి.ఎం.తిలక్ కుమార్ మరియు ఉపాధ్యాయులు,పిన్నింటి బాలాజీ రావు, వెంకన్న,సునీత,ఉమాశంకర్, కట్టస్వామి, నాగుల శ్రీనివాస్, ఉమారాణి,సత్య పూర్ణిమ, కృష్ణమూర్తి, కటాయి నిర్మల, సి సి లు కట్టయ్య,మాణిక్యం,జ్యోతి మరియు సీఆర్ పి లు సంపత్,స్వామి,బాలు ఎం.ఆర్.సి.సిబ్బంది అశోక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# బిజినెస్

## జీఎస్టీలో ఇకపై రెండు స్లాబులే..

### కేంద్రం ప్రతిపాదనకు మంత్రుల బృందం ఆమోదం




వస్తువులు, సేవల పన్ను విధానాన్ని సవరించాలన్న కేంద్రం ప్రతిపాదనలకు మంత్రుల బృందం అంగీకరించింది. 12, 28 శాతం శ్లాబులు తొలగించి 5, 18 శాతం శ్లాబులు మాత్రమే ఉంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ మేరకు మంత్రుల బృందం ఆమోదం తెలిపింది.జీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే, 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని, 12, 28 స్లాబ్‌లను తొలగించాలని కేంద్రం ప్రతిపాదించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ.. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన కమిటీకి ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల మంత్రులతో కూడిన బృందం తాజాగా ఆమోదం తెలిపింది. ఆల్ట్రా లగ్జరీ, సిన్ గూడ్స్ (సిగరెట్లు వంటివి)పై 40 శాతం పన్ను విధించడం కూడా కేంద్ర ప్రతిపాదనలో ఉందని యూపీ ఆర్థికమంత్రి సురేష్ కుమార్ ఖన్నా తెలిపారు. 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులు 5 శాతంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులు 18 శాతంలోకి రానున్నట్లు తెలిసింది.ప్రస్తుతం జీఎస్టీలో కనీస పన్ను 5 శాతం స్లాబులో రోజువారీ నిత్యావసర వస్తూత్పత్తులున్నాయి. ఇక స్టాండర్డ్ గూడ్స్‌పై 12 శాతం, ఎలక్ట్రానిక్స్, ఆయా రకాల సేవలపై 18 శాతం, పొగాకు, ఇతర విలాసవంతమైన ఐటమ్స్‌పై గరిష్ఠంగా 28 శాతం పన్నులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే అదనంగా పాన్ మసాలా, లగ్జరీ కార్లు తదితరాలపై జీఎస్టీ నష్టపరిహార సెస్సును కూడా విధిస్తున్నారు. జీఎస్టీ అమలుతో రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయానికి వాటిల్లుతున్న నష్టాలను భర్తీ చేయడానికే ఈ సెస్సు. అలాగే కొన్ని నిత్యావసరాలకు జీఎస్టీ మినహాయింపుండగా.. ప్రత్యేకంగా వజ్రాలు, సానబెట్టిన రత్నాలు, బంగారంపై 0.25 శాతం నుంచి 3 శాతం వరకు జీఎస్టీ విధిస్తున్నారు.

## రూ.799 ప్లాన్ కొనసాగుతుంది.. క్లారిటీ ఇచ్చిన జియో..!

రిలయన్స్ జియో రూ.799 రీఛార్జి ప్లాన్ని రద్దు చేసినట్లుగా జరుగుతున్న ప్రచారాన్ని తోసిపుచ్చింది. ఆ ప్లాన్ కొనసాగుతూనే ఉంటుందని, యూజర్లు ఎప్పటిలాగే రీఛార్జి చేసుకోవచ్చని స్పష్టతనిచ్చింది. జియో వెబ్‌సైట్, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లలో ఈ ప్లాన్ అందుబాటులో ఉందని కంపెనీ వివరించింది. యూజర్ల అవసరాలకు అనుగుణంగా, అందుబాటు ధరలో రీచార్జ్ ప్లాన్స్‌ను అందించేందుకు కట్టుబడి ఉన్నామని జియో పేర్కొంది. రూ.799 ప్లాన్ ద్వారా 84 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 1.5జీబీ డేటా, అపరిమిత కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయని కంపెనీ చెప్పింది. రిలయన్స్ జియో ప్రస్తుతం మార్కెట్ లిస్టింగ్‌కు సిద్ధమవుతున్నది. ఈ క్రమంలో పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు వినియోగదారుల నుంచి వచ్చే సగటు ఆదాయాన్ని పెంచుకోవడానికి అవసరం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో తక్కువ ధరలో అందించే రూ.249, రూ.799 తొలగించినట్లుగా వార్తలు వచ్చాయి. ఎయిర్ టెల్ సైతం రూ.249 ప్లాన్‌ను తొలగించింది.




## పసిడి ప్రియులకు శుభవార్త..

### ముచ్చటగా మూడో రోజు తగ్గిన బంగారం ధర.. తులం ఎంతంటే?

బంగారం కొనాలనుకుంటున్న వారికి గుడ్ న్యూస్. వరుసగా మూడో రోజు కూడా బులియన్ మార్కెట్లో బంగారం ధర భారీగా తగ్గుతోంది. బంగారం ధర తగ్గే వరకు వేచి చూస్తున్న పసిడి ప్రియులకు ఇది మంచి సమయంగా చెప్పవచ్చు. ఫెడరల్ రిజర్వ్ ముఖ్యమైన సమావేశం, ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాలను పెట్టుబడిదారులు గమనిస్తున్నారు. అందుకే ఈ సమయంలో స్టాక్ మార్కెట్, కమోడిటీ మార్కెట్‌లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఇది బులియన్ మార్కెట్‌ను అంటే బంగారం, వెండి వ్యాపారాన్ని కూడా ప్రభావితం చేసింది. గురువారం కూడా బంగారం, వెండి ధరలలో స్వల్ప తగ్గుదల కనిపించింది. ధరల తగ్గుదల కారణంగా గోల్డ్, సిల్వర్ మునుపటి కంటే కొంచెం చౌకగా మారాయి. ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర



రూ.1,00,140గా ఉంది. 22 క్యారెట్‌ల 10 గ్రాముల బంగారం ధర రూ. 91,790గా ఉంది. ఇక కిలో కిలో వెండి ధర రూ. 1,24,900లకు చేరుకుంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,140ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,790 గా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,140లు ఉండగా, అదే 22 క్యారెట్ల ధర రూ.91,790 గా ఉంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ.1,00,140 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,790 లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,01,180, 22 క్యారెట్ల ధర రూ.92,750 లుగా ఉంది.

వెండి ధర విషయానికి వస్తే.. పసిడితో పాటుగానే వెండి ధర కూడా తగ్గుముఖం పట్టింది. వెండి గ్రాము ధర రూ.124.90లు ఉండగా, కిలో వెండి ధర రూ. 1,24,900లు ధర పలుకుతోంది.

# స్పోర్ట్స్

## ఆసియా కప్ కోసం.. ఫవరేట్ జట్టును ప్రకటించిన సునీల్ గవాస్కర్..!

### హిట్టర్లకు దక్కని ఛాన్స్..!

భారత మాజీ దిగ్గజ బ్యాట్స్‌మెన్, కామెంటేటర్ సునీల్ గవాస్కర్ ఆసియా కప్-2025 కోసం తనకు ఇష్టమైన 11 మంది సభ్యులతో జట్టును ప్రకటించాడు. ఆయన జట్టులో పలువురి ఆటగాళ్ల పేర్లు మాత్రం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. హిట్టర్లకు చోటు కల్పించలేదు. గవాస్కర్ టీమ్ క్రికెట్ అభిమానులతో పాటు పండితులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. గవాస్కర్ ప్లేయింగ్-11లో అనుభవం, కొత్తవారికి పెద్దపీట వేశారు. టాప్ ఆర్డర్‌లో దూకుడుగా ఆడే బ్యాట్స్‌మెన్ ఉన్నప్పటికీ.. బౌలింగ్ లైనప్‌లో వైవిధ్యం కనిపించింది. సంజు శాంసన్‌కు గవార్కర్ ప్లేయింగ్-11లో ఓపెనింగ్ నుంచి తప్పించి.. ఆ బాధ్యతలను అభిషేక్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు. తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మూడు, నాలుగు స్థానాల్లో బ్యాటింగ్ బాధ్యతలను అప్పగించారు.అయితే, గవాస్కర్ ఐదోస్థానంలో శాంసన్‌కు వికెట్ కీపర్‌గా బాధ్యతలు




అప్పగించి అందరికీ షాక్ ఇచ్చారు. జితేష్ శర్మను గవాస్కర్ జట్టులో చోటివ్వలేదు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌లను ఆల్ రౌండర్ల కేటగిరిలో ఎంపిక చేశారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే జట్టులో ఇద్దరు స్పెషలిస్ట్ స్పినర్లకు ఛాన్స్ ఇచ్చారు. ఫాస్ట్ బౌలింగ్ బాధ్యతలను జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లకు, స్పిన్ బాధ్యతలను కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలకు అప్పగించారు. గవాస్కర్ జట్టులో ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు, ముగ్గురు స్పినర్లతో సమతూకంగా ఉంది. దాంతో పాటు అభిషేక్ శర్మ, తిలక్ వర్మ సైతం పార్ట్‌టైమ్ స్పిన్ బౌలింగ్ చేయగల నైపుణ్యం ఉంది.

అయితే, గవాస్కర్ తన జట్టులో నలుగురు ఆటగాళ్లకు అవకాశం ఇవ్వలేదు. శివం దుబే, జితేష్ శర్మ, హర్షిత్ రాణా, రింకు సింగ్ వంటి ఆటగాళ్లకు అవకాశం ఇవ్వలేదు. జట్టులో సీనియర్, యువ ఆటగాళ్లకు సమతూకంతో జట్టును ఎంపిక చేసేందుకు గవాస్కర్ ప్రయత్నించారు.

**గవాస్కర్ 11 మంది సభ్యుల జట్టు ఇదే..**

అభిషేక్ శర్మ
శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్)
తిలక్ వర్మ
సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్)
సంజు శాంసన్ (వికెట్ కీపర్)
హార్దిక్ పాండ్యా
అక్షర్ పటేల్
అర్ష్‌దీప్ సింగ్
జస్‌ప్రీత్ బుమ్రా
వరుణ్ చక్రవర్తి
కుల్దీప్ యాదవ్

## బీసీసీఐ కీలక నిర్ణయం.. !

### చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం పొడిగింపు..!



భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని పొడిగించినట్లు సమాచారం. ఆయన పదవీకాలాన్ని 2026 జూన్ వరకు పొడిగించినట్లుగా పలు నివేదికలు తెలిపాయి. అయితే, అగార్కర్ నేతృత్వంలో భారత్ జట్టు వరుసగా 2024 టీ20 ప్రపంచకప్, 2025 చాంపియన్స్ ట్రోఫీ వంటి ప్రతిష్టాత్మక టైటిల్స్‌ను సాధించింది. దాంతో సెలక్షన్ కమిటీపై బీసీసీఐ పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ.. అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్‌ను పొడిగించినట్లుగా పలు నివేదికలు తెలిపాయి. 'అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, జట్టులో విజయవంతమైన మార్పులు తీసుకురావడంలో సఫలమైంది. అగార్కర్ తన పదవీకాలంలో భారత జట్టును ఒక్కటి కాదు.. రెండు ప్రతిష్ఠాత్మక టైటిళ్లను గెలిపించడమే కాకుండా, టెస్టులు, టీ20 జట్లలో మార్పులను ప్రవేశపెట్టాడు' అని ఓ బీసీసీఐ అధికారి పేర్కొన్నారు. దాంతో ఈ నిర్ణయం, అగార్కర్ తన కాంట్రాక్ట్ పొడిగింపును కొన్ని నెలల క్రితమే అంగీకరించడంతో మరింత స్పష్టమైంది.ప్రస్తుత సెలక్షన్ ప్యానెల్‌లో ఎస్ఎస్ దాస్, సుబ్రతో బెనర్జీ, అజయ్ రాత్రా, ఎస్ శరత్ సభ్యులుగా ఉన్నారు. సెప్టెంబర్‌లో జరిగే బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో కమిటీలో మార్పులను చేసే అవకాశం ఉందని సమాచారం. శరత్ స్థానాన్ని భర్తీ చేసే అవకాశం ఉందని.. దాస్, బెనర్జీ స్థానాల విషయంలో సమీక్షించనున్నట్లు తెలుస్తున్నది. సమావేశం తర్వాత బోర్డు సెలక్షన్ కమిటీ సభ్యుల నియామకం కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలుస్తున్నది. సీనియర్ మహిళా, జూనియర్ పురుషుల సెలక్షన్ కమిటీల్లోనూ మార్పులు చేయనున్నట్లు తెలుస్తున్నది. నీతు డేవిడ్, ఆరతి వైద్య, మిథు ముఖర్జీలతో కూడిన మహిళా ప్యానెల్ ఐదేళ్ల పదవీకాలం పూర్తయ్యింది. బీసీసీఐ నిబంధనల ప్రకారం. ఐదేళ్లు గరిష్ట పదవీకాలం. రాబోయే వారాల్లో కొత్త సభ్యుల కోసం దరఖాస్తులను ఆహ్వానించనున్నది. ఇ దిలా ఉండగా.. ఆటగాళ్ల పనిభారం నిర్వహణ విషయంలో, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా విషయంలో సెలక్షన్ కమిటీ అనుసరిస్తున్న విధానంపై అగార్కర్ మాట్లాడారు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ఆందోళనలను ప్రస్తావిస్తూ.. అధికారిక పనిభారం ప్రణాళిక లేదని, అయితే జట్టు నిర్వహణ, వైద్య సిబ్బంది మధ్య సమన్వయం ఉంది. ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. 'సహజంగానే, ఇంగ్లండ్ సిరీస్ తర్వాత కూడా విరామం దొరికింది. జట్టు నిర్వహణ, ఫిజియోలు, సంబంధిత వ్యక్తులు ఎల్లప్పుడూ సంప్రదింపులు జరుపుతున్నారు.

## ముంబయి జట్టుకు షాక్.. కెప్టెన్సీకి అజింక్య రహానే గుడ్ బై..!

సుదీర్ఘమైన దేశవాళీ క్రికెట్ సీజన్ ప్రారంభానికి ముందు ముంబయి క్రికెట్ జట్టుతో పాటు అభిమానులకు షాక్ తగిలింది. సీనియర్ బ్యాట్స్‌మెన్ అజింక్య రహానే కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. జట్టు కొత్త నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇదే సమయం మంచి సమయమని పేర్కొన్నాడు. ముంబయి జట్టుకు నాయకత్వం వహించడం, టోర్నమెంట్ గెలువడం తనకు చాలా గౌరవమని పేర్కొన్నాడు. ఇప్పుడు కొత్త దేశవాళి సీజన్ ప్రారంభం కానుందని.. కొత్త బాధ్యతల కోసం.. కొత్త కెప్టెన్సీని సిద్ధం చేయడం అవసరమని తాను భావిస్తున్నానని.. ఈ మేరకు కెప్టెన్సీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను బ్యాట్స్‌మెన్‌గా పూర్తిగా కట్టుబడి ఉంటానని.. తాజా ట్రోఫీని గెలిచే లక్ష్యంతో మంబయి తరఫున ఆడటాన్ని కొనసాగిస్తానని పేర్కొన్నారు.రహానే కెప్టెన్సీలో ముంబయి దేశీయ క్రికెట్‌లో స్థిరత్వం సాధించడంతో పాటు విజేతగా



నిలిచింది. రహానే నాయకత్వంలో ముంబయి 2023-24 సీజన్‌లో రంజీ ట్రోఫీని గెలిచింది. 2024-25లో ఇరానీ కప్, 2022-23లో సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలోనూ జట్టును విజయపథంలో నడిపించాడు. ఈ విజయాలు రహానే కెప్టెన్సీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాయి. 201 ఫస్ట్-క్లాస్ మ్యాచుల్లో 14వేల కంటే ఎక్కువ పరుగులు చేసిన రహానే.. కెప్టెన్సీని వదులుకున్నా తాను మాత్రం రిటైర్డ్ కావడం లేదని స్పష్టం చేశాడు. అన్ని ఫార్మాట్లలో బ్యాట్స్‌మన్‌గా ఆడుతూనే ఉంటానని చెప్పుకొచ్చారు. బ్యాట్స్‌మన్ పాత్రలో పూర్తి ఉత్సాహంతో, నిబద్ధతతో ఆడుతానని రహానే చెప్పాడు.ముంబయి జట్టులో ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. వీరందరికీ నాయతక్వ లక్షణాలు ఉన్నాయి. రహానే నిర్ణయంతో రాబోయే కాలంలో జట్టుకు కొత్తగా దిశా నిర్దేశం చేస్తుందని భావిస్తున్నారు. కొత్తగా కెప్టెన్సీ రేసులో శ్రేయాస్ అయ్యర్ ముందున్నాడు. రహానే చివరిసారిగా ఐపీఎల్‌లో కోల్‌కతా తరఫున బరిలోకి దిగాడు. ఈ టోర్నీలో 13 మ్యాచ్‌ల్లో 390 పరుగులు చేశాడు. ముంబయి కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలనే నిర్ణయంతో.. రాబోయే సీజన్‌లో కేకేఆర్ అతన్ని కెప్టెన్‌గా కొనసాగిస్తుందా? లేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది అక్టోబర్ 15 నుంచి కొత్త రంజీ సీజన్ మొదలు కానున్నది. ముంబయి జట్టు తన తొలి మ్యాచ్‌ను జమ్మూ కశ్మీర్‌తో ఆడనున్నది.



# చిరుత హీరోయిన్ నేహాశర్మ నయా యాంగిల్..

## ఇక డైరెక్టర్‌గా..

చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహా శర్మ . ఈ సినిమా తర్వాత నేహా శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహా శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ అందరిలో జోష్ నింపుతోంది. నేహా శర్మ పోస్ట్ చేసే గ్లామరస్ ఫొటోలు నెట్టింట ఎప్పటికప్పుడు ట్రెండింగ్‌లో నిలుస్తుంటాయి.కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఓ లీడింగ్ ఓటీటీ ప్లాట్‌ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి.మరి అజయ్ దేవ్‌గన్ టీం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాళ్ నేహా శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ అమాంతం పెరిగిపోతుంది. సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ రైనా లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానున్నట్టు సమాచారం. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇక హీరోయిన్‌గా సరైన బ్రేక్ అందుకోలేకపోయిన నేహాశర్మ దర్శకురాలిగా మంచి సక్సెస్ అందుకోవాలని అందరూ విష్ చేస్తున్నారు.



# పాలరాతి శిల్పంలా హన్సిక..!

## మేకప్ లేకుండానే మెంటలెక్కిచ్చిందిగా..!

హీరోయిన్ ఓ పాలరాతి శిల్పం.. చూస్తేనే ప్రేమలో పడిపోతారు. ఇంతకూ ఆమె మరెవరో కాదు కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ హన్సిక మోత్వానీ. ఈ ముద్దుగుమ్మ తెలుగులో దేశముదురు సినిమాతో హీరోయిన్ గ పరిచయం అయిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ హీరోగా.. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన దేశముదురు సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా చేస్తున్న సమయంలో హన్సిక వయసు కేవలం 15ఏళ్లు మాత్రమే.. అంతకు ముందు హన్సిక చైల్డ్ ఆర్టిస్ట్ గా పలు సినిమాల్లో నటించింది. దేశముదురు సినిమా తర్వాత కంత్రి,బిల్లా, మస్కా, కందిరీగ, పవర్, తెనాలి రామకృష్ణ బిఏ.బిఎల్, మై నేమ్ ఈజ్ శృతి సినిమాల్లో నటించింది. ప్రస్తుతం ఈ చిన్నది తెలుగులో సినిమాలు తగ్గించింది.ఎక్కువగా తమిళ్ హిందీ బాషల పైనే ఫోకస్ చేస్తుంది. కాగా హన్సిక మోత్వానీ వివాహం 2022 డిసెంబర్ 4న వ్యాపారవేత్త సొహైల్ కతూరియాతో రాజస్థాన్ జైపూర్‌లో వివాహం జరిగింది. సొహైల్ కు ఇది రెండో పెళ్లి కావడం విశేషం. ఇక సోషల్ మీడియాలో హన్సిక చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ చీరకట్టులో కొన్ని ఫోటోలు పంచుకుంది. ఈ ఫోటోలు అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. కుర్రకారు ఈ పిక్స్ కు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. మళ్లీ సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వండి మేడం.. హీరోయిన్ ను ఫ్యాన్స్ రిక్వెస్ట్ చేస్తున్నారు.ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది రెగ్యులర్ గా తన క్రేజీ ఫొటోలతో ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే కొన్ని ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈ చిన్నదాని ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



# చీరలో సెగలు పుట్టిస్తున్న క్రేజీ బ్యూటీ ప్రియాంక జవాల్కర్

టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలు చాలా తక్కువమంది ఉన్నారన్నది అందరికీ తెలిసిన విషయమే. అందులో ఒకరు ప్రియాంక జవాల్కర్. ప్రియాంక జవాల్కర్ గురించి తెలుగు ప్రత్యేక పరిచయం అవసరం లేదు.. మైండ్ బ్లోయింగ్ లుక్స్ తో కుర్రోళ్లను మెస్మరైజ్ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ.విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ‘టాక్సీవాలా’తో హీరోయిన్‌గా పరిచయమయ్యింది ప్రియాంక జవాల్కర్. ‘టాక్సీవాలా’లో క్యూట్‌గా తన నటనతో ఆకట్టుకోవడంతో ప్రియాంకకు తెలుగులో మరిన్ని అవకాశాలు వస్తాయని ప్రేక్షకులు అనుకున్నారు. అలాగే అందులోనూ అదరగొట్టుందిఅనంతపురంకు చెందిన ప్రియాంక జవాల్కర్ టాక్సీవాలా సినిమా లో తన నటనతో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. టాక్సీవాలా సినిమా తర్వాత కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన ఎస్ఆర్ కళ్యాణ మండపం సినిమాతో మరోక హిట్ ను తన ఖాతాలో వేసుకుంది ఈ చిన్నది.ఆ తరువాత నుండి చిన్న చిన్న గెస్ట్ పాత్రల్లో నటిస్తూ అక్కడే ఉండిపోయింది.. సినిమాలు సూపర్ హిట్ అయినా ఆఫర్లు మాత్రం లేవు. చాలాకాలం తర్వాత మ్యాడ్ స్క్వేర్‌తో యూత్‌ని ఆకట్టుకుంది. అలాగే ఈ బ్యూటీ పనిలోపనిగా కోలీవుడ్ వైపు దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది.ఈ ముద్దుగుమ్మ అందాలు చూసి ఒక రేంజ్ లో అవకాశాలు వస్తాయి అనుకున్నారు. కానీ అలా జరగడం లేదు. సినిమా ఆఫర్లు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో ఎప్పుడు యాక్టీవ్ గా ఉంటూ తనకు సంబంధించిన లేటెస్ట్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులకు దగ్గరగా ఉంటుంది ప్రియాంక.

# కాజోల్ హార్రర్ థ్రిల్లర్ Maa డిజిటల్ డెబ్యూ

## ఏ ప్లాట్‌ఫాంలోనో తెలుసా..?




ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ హీరోయిన్ల జాబితాలో ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది బాలీవుడ్ భామ కాజోల్ (Kajol. ఈ ఏడాది జూన్‌లో మైథలాజికల్ హార్రర్ థ్రిల్లర్ మా (Maa) సినిమాతో థియేటర్లలోకి వచ్చింది కాజోల్. అజయ్ దేవ్‌గన్ నిర్మించిన ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయి. విశాల్ ఫురియా డైరెక్ట్ చేసిన ఈ చిత్రం సైతాన్ యూనివర్స్‌లో వచ్చిన మా ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద రూ.51.64 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది.థియాట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఇక ఓటీటీలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు ఆగస్టు 22న (నేడు) డిజిటల్ ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్నట్టు ఓటీటీ ప్లాట్‌ఫాం అధికారికంగా ప్రకటించింది. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో మా డబ్బింగ్ వెర్షన్లు ఎప్పటినుంచి అందుబాటులోకి వస్తాయనేది తెలియాల్సి ఉంది. మరి నెట్‌ఫ్లిక్స్‌లో హార్రర్ థ్రిల్లర్‌కు ప్రేక్షకులు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో రోనిత్ రాయ్, ఇంద్రనీల్ సేన్ గుప్తా, ఖెరిన్ శర్మ, జితన్ గులాటి, జితేంద్ర కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని దేవ్‌గన్ ఫిలిమ్స్, జియో స్టూడియోస్, పనోరమ స్టూడియోస్ బ్యానర్లపై అజయ్ దేవ్‌గన్, జ్యోతి దేశ్ పాండే, కుమార్ మంగత్ పాఠక్ సంయుక్తంగా తెరకెక్కించారు.

# యాటకు కదిలే ఘాటీ..



తనదైన దారిలో వెళ్తూనే, తనకుతాను కొత్తగా ఆవిష్కరించుకునేందుకు దర్శకుడు క్రిష్ (జాగర్లమూడి రాధాకృష్ణ) చేసిన ప్రయత్నమే ‘ఘాటీ’. చాలామందికి తెలియని ఓ ప్రపంచాన్ని ఈ సినిమాలో చూపించబోతున్నారు క్రిష్. ఉత్తరాంధ్రలో గంజాయిని, ఒకచోటు నుంచి మరొక చోటుకు తరలించే ఓ తెగ జీవన విధానాన్ని ఈ సినిమాలో చూపించనున్నారాయన. అనుష్కశెట్టి ప్రధాన పాత్ర పోషించిన ఈ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామాలో విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాలోని రెండో పాటను మేకర్స్ విడుదల చేశారు. ‘దస్సోరా.. దస్సోరా.. హూ.. తూరుపు కనుమల నడుమింటి.. కారడవుల్లో కాలెట్టి.. సిరుతై ఉరికే యమ జట్టీ.. యాటకు కదిలే ఘాటీ..’ అంటూ ఘాటీల జీవన విధానానికి అద్దం పట్టేలా ఈఎస్ మూర్తి రాసిన ఈ పాటను సాగర్ నాగవెల్లి స్వరపరచగా, గీతా మాధురి, సాకేత్, శృతి రంజనీ ఆలపించారు. అనుష్క, విక్రమ్‌ప్రభు, ఇంకొందరు ఘాటీలు కలిసి గంజా సీక్రెట్‌గా ట్రాన్స్‌పోర్ట్ చేస్తూ, పోలీసుల నుంచి తప్పించుకున్న సీన్స్ ఈ పాటలో కనిపిస్తున్నాయ్. వైవిధ్యమైన యాక్షన్ డ్రామా ఇదని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, కెమెరా: మనోజ్‌రెడ్డి కాటసాని.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**